పరకాల: ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు


హనుమకొండ చౌరస్తా : ప్రచారంలో సర్దార్ రవీందర్‌సింగ్

భీలావరంగల్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్


కరీమాబాద్ : సమావేశంలో మాట్లాడుతున్న హరిశంకర్

ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డినే గెలిపించాలి

- ఊరూరా బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం
- పట్టభద్రుల నుంచి సానుకూల స్పందన

పరకాల/హనుమకొండ చౌరస్తా/కాజీపేట/దామెర, మే 24: పట్టభద్రుల ఎన్నికల్లో విద్యావంతుడైన బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల పట్టణ ఇన్‌చార్జి ఇంగిలి వీరేశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు పరకాలలో శుక్రవారం పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అలాగే, రాకేశ్‌రెడ్డి గెలుపు కోరుతూ సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం పార్టీ నేతలతో కలిసి హనుమకొండలో పటభద్రులను కలిసి రాకేశ్‌రెడ్డికి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కాజీపేటలోని 62వ డివిజన్ సోమిడిలో ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోరుతూ ఇన్‌చార్జి బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పట్టభద్రుల ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మొద్దని కోరారు. దామెర మండలంలోని ల్యాదెళ్లలో బీఆర్ఎస్ నాయకుడు తాళ్లపల్లి శివ ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రచారం చేశారు.

వరంగల్ జిల్లాలో..

కరీమాబాద్/గిర్మాజీపేట/భీలావరంగల్/చెన్నారావుపేట/నెక్కొండ/నల్లబెల్లి/వర్ధన్నపేట/హసన్‌పర్తి, మే 24 : రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి గెలిస్తేనే పట్టభద్రులకు న్యాయం జరుగుతుందని కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ హరిశంకర్ అన్నారు. శుక్రవారం కార్పొరేటర్ పల్లం పద్మ ఆధ్వర్యంలో ఎస్ఆర్ ఆర్‌తోటలో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే ప్రజల పక్షాన పోరాటం చేస్తారన్నారు. మాజీ కార్పొరేటర్ పల్లం రవి, డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే అండర్‌రైల్వేగేట్ ప్రాంతంలో కోరె కృష్ణ, కొంతం మోహన్ ప్రచారం చేశారు. గిర్మాజీపేటలో 29వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకులు రాచర్ల రాము, తాళ్లపల్లి రమేశ్, పూజారి కుమార స్వామి, చందు, రాజు, రాజు పాల్గొన్నారు. భీలావరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే 35వ డివిజన్‌లో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, 36వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, 37వ డివిజన్‌లో కార్పొరేటర్ సువర్ణ, 17వ డివిజన్‌లో కార్పొరేటర్ బాబు ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి రాకేశ్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలో మండల నాయకులు బుర్రి తిరుపతి, తూటి శ్రీనివాస్, బోడ భద్దునాయక్, మహేందర్‌రెడ్డి, విజయరామరాజు, కుమారస్వామి, ప్రచారం చేశారు. నెక్కొండలో సొసైటీ చైర్మన్ మారం రాము, న్యాయవాది రమేశ్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, శివకుమార్ ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నల్లబెల్లి మండలాధ్యక్షుడు సారంగపాణి ఆధ్వర్యంలో మండలంలోని మామిండ్లవీరయ్యపల్లె, మూడుచెక్కలపల్లె, గోవిందాపూర్, వేదనగర్ తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రచారంలో ప్యాక్స్ చైర్మన్ మురళీధర్‌రావు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ప్రవీణ్‌గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీదేవి పాల్గొన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంతో పాటుగా ఇల్లంద, నల్లబెల్లి, ల్యాబర్తి, దమ్మన్నపేట తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఓటర్ల ఇంటికెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ అప్పారావు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. హసన్‌పర్తిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండి రజినీకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని జయగిరి, అనంతసాగర్, మడిపల్లిలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు రఘు, గ్రామ అధ్యక్షుడు కుమారస్వామి, రంజిత్, పల్లె చంద్రకుమార్, రాజు, రంజిత్ సుధాకర్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతోనే పట్టభద్రులకు న్యాయం

ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి లక్ష్మీనర్సింహారావు

రాయపర్తి : రాకేశ్‌రెడ్డి గెలుపుతోనే పట్టభద్రులకు న్యాయం చేకూరుతుందని వరంగల్-ఖమ్మం-నల్లగొండ శాసన మండలి ఎన్నికల పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి చెల్మెడ లక్ష్మీనర్సింహారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహానాయక్‌తో కలిసి మండలంలోని 39 గ్రామాలకు చెందిన పట్టభద్రులు, ఎన్నికల సమన్వయ కర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పట్టభద్రులు బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికే తమ మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించాల్సింగా అభ్యర్థించారు. అలాగే మండలంలోని మైలారంలో జడ్పీటీసీ రంగుకుమార్ సారథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. ఎంపీపీ అనిమిరెడ్డి, మండల నాయకులు సురేందర్‌రావు, మధు, నర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నయీం, అశ్రఫ్‌పాషా పాల్గొన్నారు.

మైలారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

వేలేరు, మే 24: మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్సీ ఎన్నికల స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పీచర గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే టీ రాజయ్యతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న ఓటమిని పట్టభద్రులు ఎప్పుడో ఖాయం చేశారని జోస్యం చెప్పారు. రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చాడ సరితారెడ్డి, వైస్ ఎంపీపీ సంపత్, గ్రామ అధ్యక్షుడు రాజు, బీఆర్ఎస్ నాయకులు ఇట్టబోయిన భూపతిరాజ్, కర్ర సోమిరెడ్డి, ఇట్టబోయిన సంపత్, కొయ్యడ మహేందర్, జోగు ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే, మాజీ ఎమ్మెల్యే రాజయ్య ధర్మసాగర్ మండలంలోని పెద్దపెండ్యాల, నారాయణగిరిలో పట్టభద్రులతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు, నాయకులు బొడ్డు ప్రభుదాస్, సోమిరెడ్డి, మేకల విజయ్‌కుమార్, రాజు, జలేందర్‌రెడ్డి, వెంకట్రాజం, షూఖుర్ పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి : ఎంపీపీ ప్రకాశ్‌రావు

ఖానాపురం : బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు కోరారు. ఈ మేరకు శుక్రవారం మంగళవారిపేటలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వెంకన్న,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు పూర్తిచేయాలి

కలెక్టర్ సిక్తా పట్నాయక్

హసన్‌పర్తి, మే 24 : అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటు పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని బైరాన్‌పల్లి, అర్వపల్లి, హేసీఎన్ తండా, కొత్తపల్లిలోని అమ్మ ఆదర్శ పాఠశాలలు, నర్సరీలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులను ఈ నెల 28లోగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలకు విద్యార్థులు వచ్చేలోగా కొత్త లుక్‌తో వచ్చేలా పాఠశాలకు పేయింటింగత్ వేసి అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే స్కూల్ యూనిఫామ్‌ను జూన్ రెండో తేదీలోగా అందించాలని సూచించారు. అనంతరం నర్సరీ, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించి ప్రగతి బాగుందని కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో నాగపద్మజ, జడ్పీ సీఈవో విద్యాలత, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏపీవో విజయలక్ష్మి, ఏపీఎం ప్రభాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న జనార్దన్ గౌడ్

బీఆర్ఎస్ అభ్యర్థికి న్యాయవాదుల మద్దతు

హనుమకొండ చౌరస్తా, మే 24: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని న్యాయవాదుల సంఘం రాష్ట్ర నాయకుడు, ఉద్యమకారుడు తాళ్లపల్లి జనార్దన్‌గౌడ్, బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు గుర్రాల వినోద్‌కుమార్, జనరల్ సెక్రటరీ శివరాజ్‌కుమార్ గ్రాడ్యుయేట్లను కోరారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీపై ఆరు నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ఇన్‌చార్జి లక్ష్మణ్, రంజిత్, వసంత్, ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, వేణు, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ స్టూడెంట్ జేఏసీ మద్దతు

హనుమకొండ చౌరస్తా : బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి తెలంగాణ ఇంజినీరింగ్ స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ మద్దతు తెలుపుతున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్ల కార్తీక్ ప్రకటించారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాకేశ్‌రెడ్డి కరోనా సమయంలో విలువలైన సేవలందించారన్నారు. ఆయన వెంట సభ్యులు పగడాల వేమారెడ్డి, బాలగాని వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ఓడించాలి

కాశీబుగ్గ, మే 24 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ఓడించాలని తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి పిలుపునిచ్చారు. శుక్రవారం 3, 14, 19వ డివిజన్‌లో రాజపోశాలు, రాజశేఖర్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో గోవిందు, సంపత్, యాదగిరి, ప్రభాకర్, సుదర్శన్, పవన్‌కుమార్, కిరణ్‌నాయక్, రమేశ్ పాల్, ప్రతాప్, సుధీర్, ప్రవీణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత పాటించాలి : డీఆర్డీవో

ఖానాపురం, మే 24 : విద్యార్థులకు అందించే యూనిఫాంలు కుట్టడంలో నాణ్యత పాటించాలని డీఆర్డీవో కౌసల్యాదేవి సూచించారు. ఆమె ఖానాపురం, ధర్మారావుపేట గ్రామాల్లో మహిళా సంఘాలు కుడుతున్న యూనిఫాంలను పరిశీలించారు. స్టిచ్చింగ్ పూర్తయిన యూనిఫాంలను హెచ్‌ఎంలకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ జూన్ 1 వరకు స్కూల్ యూనిఫాంలు పూర్తిచేయాలన్నారు. అడిషనల్ డీఆర్డీవో రేణుకాదేవి, ఎంపీడీవో భారతి, ఎంపీవో రవి, ఐటీడీఏ శోభన్, సెక్టోరియల్ అధికారి సుధీర్‌బాబు, డీపీఎం దయాకర్, ఏపీఎం సుధాకర్, ఎంఈవో రత్నమాల, ఎంఎన్‌వో చరణ్‌సింగ్ పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి బైఠాయింపు

గిర్మాజీపేట, మే 25 : ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసగించిన ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు బైఠాయించింది. ఈ సంఘటన నగరంలోని బట్టల బజార్‌లో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. పాలకుర్తికి చెందిన నర్లాపురం ఉమ అనే యువతి బట్టలబజార్ నీలా టెక్స్‌టైల్స్ భవన యజమాని పుల్లూరి గోవింద్‌రాజ్ మూడేండ్లుగా ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకునేందుకు నిరాకరించడంతో గతంలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసుల ముందు కలిసి ఉంటామని చెప్పి, తీరా ముఖం చాటేయడంతో తాను మోసపోయానని గమనించిన యువతి న్యాయం కోసం గోవింద్‌రాజ్ ఇంటి ఎదుట బైఠాయించింది. దీంతో గోవింద్‌రాజ్ కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసుకొని వెళ్లారు.

ధాన్యం కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యం

శాయంపేట, మే 24: ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరితో రైతులు ఆగమవుతున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ అన్నారు. శాయంపేట, ప్రగతిసింగారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించారు. అకాల వర్షాలతో వేలాది ధాన్యం బస్తాలు తడిసిపోయాయని, వాటిని కొనుగోలు చేసే దిక్కు లేదన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణరావుకు చిత్తశుద్ధి ఉంటే కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతు సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్వీ యూత్ జిల్లా నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, బలవంతుల రాజు, ప్రవీణ్, రైతులు అనిల్, అశోక్, నాగరాజు ఉన్నారు.

కరెంటు కోతలపై నిలదీత

దామెర, మే 24: కరెంటు కోతలపై మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఫైర్ అయ్యారు. శుక్రవారం మండల సభ ఎంపీపీ కాగితాల శంకర్ అధ్యక్షతన జరిగింది. పలు శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. విద్యుత్ ఏఈ గుర్రం రమేశ్ ఊరుగొండ, దుర్గంపేటలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకున్నట్లు చెప్పడంతో దుర్గంపేట ఎంపీటీసీ గండు రామకృష్ణ కలుగజేసుకుని ఆరు నెలల కాంగ్రెస్ పాలన చీకటిమయంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ పీ కృపాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులు పంటలు సమృద్ధిగా పండించారన్నారు. వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ మాట్లాడుతూ ఊరుగొండ చెరువులోని సారవంతమైన నల్లమట్టిని నగర శివారులోని ఇటుకబట్టీలకు తరిస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. జడ్పీటీసీ కల్పనా కృష్ణమూర్తి, ఎంపీటీసీలు ఎంపీడీవో కల్పన, డీటీ ఖురేషి, ఎంపీవో రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ చోరీ

ఎల్కతుర్తి, మే 24: వీరనారాయణపూర్ శివారులోని కాకతీయ కెనాల్ వద్ద వాగు ఒడ్డున ఉన్న వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం అర్ధరాత్రి దొంగలు పగులగొట్టి అందులోని కాపర్ వైరును ఎత్తుకెళ్లారు. వైర్ విలువ రూ. 50 వేలు ఉంటుందని ఏఈ లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. రెండు నెలల క్రితం ఈ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ఉన్న 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను సైతం పగులగొట్టి అందులోని కాపర్ వైర్‌ను ఎత్తుకెళ్లడం గమనార్హం.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ఖానాపురం, మే 24 : జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రంలోని సబ్‌మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యాన్ని మిల్లర్లు కామన్ ధాన్యంగా కొనుగోలు చేస్తున్నట్లు, తడిసిన ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు ఇబ్బందుల పెడుతున్నారని, బస్తాకు 4 కిలోల వరకు కోత విధిస్తున్నట్లు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో చేపడుతున్న పనులను, అదేవిధంగా పాఠశాల విద్యార్థుల కోసం మహిళా సంఘాలతో కుట్టిస్తున్న స్కూల్ యూనిఫాంలను, ధాన్యం కొనుగోళ్లను నర్సంపేట, ఖానాపురం మండలాల్లో పరిశీలించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 50 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట డీసీవో సంజీవ రెడ్డి, సివిల్ సప్లై డీఎం సంధ్యారాణి, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీపీ ప్రకాశ్‌రావు, ఏవో శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

దుస్తుల కేంద్రం పరిశీలన..

నర్సంపేట రూరల్ : విద్యార్థుల కోసం నర్సంపేట మండలంలోని మహేశ్వర గ్రామంలోని మహేశ్వరీ పరమేశ్వరీ సహకార పరపతి సంఘంతో తయారు చేస్తున్న ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టీఎల్ఎఫ్‌లు నిర్వహిస్తున్న రికార్డులను, సైజుల వారీగా ఆర్డర్ తీసుకున్న దుస్తుల వివరాలతో పాటు ఇప్పటివరకు ఏకరూప దుస్తులను తయారు చేసి అందించిన వివరాలను పరిశీలించారు. ట్రైనీ ఐఏఎస్ రేవంత్ చంద్ర, ఆర్డీవో కౌసల్యాదేవి, మండల నోడల్ అధికారులు, హెచ్‌ఎంలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రావీణ్య

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు షురూ

గిర్మాజీపేట, మే 25 : ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మొదటిరోజు శుక్రవారం సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1లో 71 (1146/ 1217), పేపర్-2లో 39 (600/639) మంది గైర్హాజరైనట్లు డీఐఈవో కాక మాధవరావు వెల్లడించారు. మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఐఈవో తెలిపారు.

హనుమకొండ జిల్లాలో..

హనుమకొండ చౌరస్తా : ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ప్రథమ సంవత్సరం విద్యార్థులు 3371, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1235 మంది పరీక్ష రాసినట్లు, 134 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో అజ్మీరా గోపాల్ తెలిపారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పరకాల, మే 24: తెలంగాణ సాంఘిక సంక్షేమ కళాశాలల్లో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల(ఆత్మకూరు) ప్రిన్సిపాల్ కృష్ణకుమారి తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలు ఈ నెల 31లోగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్.ఏసీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రచారం చేస్తున్న గంద్ర జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు

పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలి

శాయంపేట, మే 24: బిట్స్ పిలానీలో గోల్డ్‌మెడలిస్టు అయిన రాకేశ్‌రెడ్డి కావాలో.. నిత్యం బ్లాక్‌మెయిల్ చేస్తూ కోట్ల రూపాయలు కూడగట్టుకున్న మల్లన్న కావాలో పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గంద్ర జ్యోతి కోరారు. శుక్రవారం ఆమె మండలంలోని శాయంపేట, పత్తిపాక, ప్రగతిసింగారం, కాట్రపల్లి, కొప్పుల, మైలారంలో పట్టభద్రులను కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి ప్రథమ ప్రాధాన్యం ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, ఎం నందం, గాజె రాజేందర్, పసుల ప్రవీణ్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, కే శివ, ప్రసాద్ పాల్గొన్నారు.

దవాఖాన ఎదుట రోగి బంధువుల ఆందోళన

కాశీబుగ్గ, మే 24: మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ వెంకట్రామ జంక్షన్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి వద్ద శుక్రవారం కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన చేశారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న గిర్మాజీపేటకు చెందిన ఐలోని వాణి(46)ని ఆపరేషన్ కోసం నర్సంపేటరోడ్డులోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఆపరేషన్ చేసి 15 రోజులైనా రోగికి నయం కాకపోగా తీవ్ర ఆస్వస్థతకు గురైంది. ఆసుపత్రి వర్గాలు మెరుగైన వైద్యం క